SRI TV

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 21 మార్చి 2022

తెలంగాణ వీర మహిళలకు శిక్షణా తరగతులు

హైదరాబాద్ కేంద్ర కార్యాలయం నందు, జనసేన తెలంగాణ క్యాడర్ డెవలప్మెంట్ లో భాగంగా వీర మహిళలకు ఆదివారం ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమానికి సంబంధించి శ్రీమతి జయ కళ్యాణి చే నిర్వహించబడిన తదుపరి సెషన్ కు వ్యాఖ్యాతగా వ్యవహరించిన బొలిశెట్టి సత్యనారాయణ, పాల్గొన్న పోలిట్ బ్యూరో సభ్యులు అర్హం ఖాన్. "భారతదేశంలో మహిళల పాత్ర/మహిళా నాయకత్వం" అనే అంశంపై ప్రముఖ పర్యావరణవేత్త, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్యనారాయణ చే శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయుట జరిగినది. హైదరాబాద్ కేంద్ర కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ వీర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు శ్రీమతి రత్న, ఆర్గనైజింగ్ సెక్రటరీలు శ్రీమతి భాగ్యలక్ష్మి, కుమారి లిఖిత, జాయింట్ సెక్రెటరీ శ్రీమతి సునీత ప్రసాద్, సెక్రెటరీ శ్రీమతి దాక్షాయణి, కార్యనిర్వాహక సభ్యులు శ్రీమతి పద్మజ, శ్రీమతి వెంకటలక్ష్మి, శ్రీమతి అరుణ, శ్రీమతి శ్రావణి, శ్రీమతి ప్రభావతి, శ్రీమతి సుజాత, శ్రీమతి ముంతాజ్, శ్రీమతి అనూష, వీరమహిళలు శ్రీమతి సుభాషిణి, శ్రీమతి జ్యోతి, శ్రీమతి శ్రీదేవి, శ్రీమతి నాగలక్ష్మి తదితరులు పాల్గొనడం జరిగింది.

తాడిపర్తి గ్రామంలో మట్టి తవ్వకాలు అడ్డగింత రైతులకు అండగా జనసేన

★చెరువును పరిశీలించిన జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్, పిఠాపురం జనసేన పార్టీ ఇన్చార్జ్ శ్రీమతి మాకినీడి శేషుకుమారి

శతఘ్ని న్యూస్: గొల్లప్రోలు మండలంలో తాటిపర్తి గ్రామంలో కోదండరామ పెద్ద చెరువులో అక్రమంగా తవ్వకాలను రైతులు అడ్డుకున్నారు ఈనెల 11 వ తారీకున యంత్రాలు లారీల ద్వారా తరలింపు ప్రారంభించారు తాడిపర్తి కి సంబంధించిన పలువురు రైతులు జనసేన పార్టీని అండగా ఉండాలని కోరగా రైతులు నాయకులు జనసైనికులు అడ్డుకున్నారు జరిగింది దాంతో అధికార పార్టీ నాయకులు కొంతమంది అనుచరులతో బెదిరింపు ఫోన్లు అలాగే స్టేషన్ కి రమ్మని కూర్చోపెట్టి రకరకాల ప్రయత్నాలు బెదిరింపులు చేశారు ఈ విషయం మండల అధ్యక్షులు అమరాది పల్లి రామకృష్ణ నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి శ్రీమతి మాకినీడి శేషుకుమారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అక్రమంగా తవ్వకాలు నివారించడం వల్ల భూగర్భం కోల్పోతోందని అలాగే అక్కడ ఉన్న పంట పొలాలకు నీరు వెళ్లే పరిస్థితి లేదని రైతుల ఆవేదన వ్యక్తం చేశారని తెలియజేశారు. ఆదివారం తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్ నియోజకవర్గ ఇంచార్జి శ్రీమతి మాకినీడి శేషుకుమారి, ఉభయ గోదావరి జిల్లాల వీర మహిళా విభాగం కన్వీనర్ చల్లా లక్ష్మి, నాయకులు జనసైనికులతో కలిసి మట్టి తవ్వకాలు జరుగుతున్న చెరువును పరిశీలించి అక్కడ ఉన్న రైతులతో మాట్లాడటం జరిగింది అలాగే జిల్లా అధ్యక్షులు దుర్గేష్ మీడియాతో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఇసుక మట్టి తవ్వకాలు ఇష్టారాజ్యంగా చేస్తున్నారని ఈ గోయ్యలు తాడిచెట్టు లోతు ఉంటుందని అంతలోతు ఉండడం వలన ఇప్పటికే సుమారుగా 8 మంది ఈ చెరువులో ప్రమాదవసత్తు జారిపడి మరణించినట్లుగా గ్రామస్తులు ద్వారా తెలుసుకున్నామని ప్రమాదాలేకాక సెరువు నీరుని బోరు సహాయంతో తొడుకొనేలా పరిస్థితి ఉందని మరికొంత కాలానికి డ్రిప్ ల కిషన్ ద్వారా తీసుకోనే పరిస్థితి రాకుండాఇప్పటికైన ప్రజల గోడువిని త్రవ్వకాలు ఆపాలని, లేదని ముందుకి వెళ్తే జనసేన వాడిని చూస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గొల్లప్రోలు మండల అధ్యక్షులు అమరాది వల్లి రామకృష్ణ, యు కొత్తపల్లి మండల అధ్యక్షులు పట్టా శివ, జిల్లా కార్యదర్శులు మొగిలి అప్పారావు, చీకట్ల శ్యామ్ కుమార్, వెన్న జగదీష్, అరవ వెంకటాద్రినాయుడు, యేలేశ్వరపు భాను, సమినీడి అప్పారావు, దాసం కొండబాబు, అడబాల వీర్రాజు, తావతి చక్కరరావు, మొగలి శ్రీనివాస్, గారపాటి శివ కొండరావు, సామన్న దొర, రంపం సత్తిబాబు, మణికంఠ, కుర్ర నాగు, గంగాధర్, గణేష్ నాయుడు, స్వామీజీ, ఆకుల వెంకన్న, గాడిదల బుజ్జి, రామచంద్రరావు, పుణ్య మంతుల బాబురావు, దొడ్డి దుర్గాప్రసాద్, బుర్రా సూర్య ప్రకాష్, రాసంశెట్టి కన్యాకర్రావు, వినుకొండ అమ్మాజీ, కేతినిడి గౌరీ నాగలక్ష్మి, జనసైనికులు వీర మహిళలు నాయకులు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 21 మార్చి 2022

ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి వ్యాఖ్యలకు ఘాటుగా స్పందించిన సర్వేపల్లి జనసేన

శతఘ్ని న్యూస్: సర్వేపల్లి, కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి ఇటీవల పవన్ కళ్యాణ్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు బొబ్బేపల్లి సురేష్ బాబు ఘాటుగా స్పందించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ నీకు దమ్ము ధైర్యం ఉంటే నువ్వు మీ అధ్యక్షుడు దగ్గరకు వెళ్లి రాజీనామా చేసి ఎన్నికల్లో నిలబడు అంతేగాని ఇంకొక సారి పవన్ కళ్యాణ్ గారి పైన గానీ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తల పైన గాని అనుచిత వ్యాఖ్యలు చేస్తే మాత్రం ఊరుకునే సమస్య లేదు ప్రజల చేత ఓట్లు వేయించుకొని గెలిచి ప్రజా నాయకులు అని చెప్పుకుంటూ అ దేవాలయం లాంటి అసెంబ్లీలలో అదేవిధంగా భారీ బహిరంగ సభల్లో మహిళలకు పక్కన పెట్టుకొని ముఖ్యంగా గౌరవ ఎంపీలను పక్కన పెట్టుకొని బూతులు మాట్లాడే సంస్కృతి అది భారతీయ సంస్కృతి కాదు ఇకనైనా ఒళ్ళు దగ్గర పెట్టుకొని పవన్ కళ్యాణ్ పైన కాకుండా కాకినాడలో ఉండే ప్రజా సమస్యల పైన రోడ్లు మరియు నీరు వాటి మీద దృష్టి పెట్టాలని సురేష్ బాబు ఘాటుగా జవాబు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్, రవికుమార్, సందీప్, అవినాష్, శ్రీహరి పాల్గొన్నారు.

8000 మందికి జనసేన ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ చలివేంద్రం

శతఘ్ని న్యూస్: జిన్నూరు గ్రామంలో జనసేన పార్టీ నాయకులు పితాని వెంకటేష్ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ మడుగు మహాలక్ష్మి అమ్మవారి జాతర మహోత్సవాలు సందర్భంగా ఎండన పడి వచ్చే భక్తులకు దాహం తీర్చడానికి జన సైనికులు తమ వంతు సాయంగా డొక్కా సీతమ్మ చలివేంద్రం దాదాపు సుమారుగా ఎనిమిది వేల మందికి ఏర్పాటు చేశారు. దీనికి ముఖ్య అతిథులుగా పిఏసి సభ్యులు మరియు ఆచంట నియోజకవర్గం ఇంచార్జ్ చేగొండి సూర్య ప్రకాష్, డిస్టిక్ లీగల్ సెల్ జనరల్ సెక్రెటరీ అల్లు రాధాకృష్ణ, డిస్ట్రిక్ట్ సెక్రటరీ బోనం చిన్న బాబు, జనసేన నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

తంబళ్ళపల్లె నియోజకవర్గ మండల కమిటీ సమావేశాలు

శతఘ్ని న్యూస్: చిత్తూరు, జనసేన జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్ ఆదేశాల మేరకు తంబళ్ళపల్లె నియోజకవర్గం 4 మండలాల కమిటీ సమీక్ష సమావేశం ఆదివారం పిటిఎన్ మండలం, ములకలచెరువు మండలం, తంబళ్లపల్లి మండలం మరియు పెద్దమండ్యం మండలాల అధ్యక్షులు మరియు మండల కమిటీ ఆధ్వర్యంలో జనసేన చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత అధ్యక్షతన మండల కమిటీ సమావేశాలు నిర్వహించడమైనది. ఈ సమావేశంలో గ్రామస్థాయి నుండి పార్టీని ఏ విధంగా బలోపేతం చేయాలి అదేవిధంగా స్థానికంగా ఉన్న సమస్యలు మరియు రాబోయే ఎన్నికలకు ఏవిధంగా పార్టీని బలోపేతం చేయాలి అనే అంశాల మీద మండల కమిటీ ఏ విధంగా పని చేయాలి అనే అంశాల మీద చర్చించడమైనది. మండలంలోని కమిటీ సభ్యులు అదేవిధంగా జనసైనికులు జనసేన నాయకులు నుండి అభిప్రాయ సేకరణ చేయడమైనది ఈ కార్యక్రమంలో జనసేన చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి, మండలాల అధ్యక్షులు, మండల కమిటీ సభ్యులు మండల జనసేన నాయకులు మరియు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.



శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 21 మార్చి 2022

పార్వతీపురంలో జనసైనికుల భారీ కవాతు

శతఘ్ని న్యూస్: పార్వతీపురం నియోజకవర్గంలో జనసేన పార్టీ నూతన కార్యాలయం ప్రారంభం మహోత్సవ శుభ సందర్భంగా ఆదివారం జనసైనికులు భారీ ఎత్తున కవాతు నిర్వహించడం జరిగింది. ఈ కవాతులో జనసెన పార్టీ జనరల్ సెక్రటరీ శివ శంకర్ తమ్మిరెడ్డి, రాష్ట్ర కార్యక్రమాల నిర్వహణ కార్యదర్శి బాబు పాలూరు, అరకు పార్లమెంటు ఇంచార్జ్ వంపూరు గంగులయ్య, బొబ్బిలి ఇంచార్జ్ అప్పలస్వామి, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

కసింవలస గ్రామంలో జనసేన కార్యకర్తల విస్తృత సమావేశం

శతఘ్ని న్యూస్: శ్రీకాకుళం–ఆముదాలవలస నియోజకవర్గంలో కసింవలస గ్రామంలో జనసేన కార్యకర్తల విస్తృత సమావేశం రాంబాబు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపీటీసీ అంపిలి విక్రమ్, కోరుకొండ మల్లేశ్వరావు, కొల్ల జైరాం హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వీరమహిళలు, జనసేన కార్యకర్తలు బారి ఎత్తున పాల్గుని సభని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో సంగం నాయుడు, సంతోష్ నాయుడు, రమేష్, మధుబాబు, గేదెలవానిపేట గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలి: రేఖ జవాజి

* త్రాగు నీటి కోసం సాయి నగర్ కాలనీ ప్రజల అవస్థలు
* నీళ్ల బిందె నిండాలంటే నీరసించి పోవాల్సి వస్తుంది
* ఉపాధి లేక వలసలు వెళుతుంటే యంత్రాలతో ఉపాధి పనులు
* పత్తికొండ నియోజకవర్గ సమస్యల పై జనసేన పార్టీ రాయలసీమ పార్లమెంటరీ సంయుక్త కమిటీ సభ్యురాలు జావాజి రేఖ

శతఘ్ని న్యూస్: పత్తికొండ, మద్దికెర, త్రాగు నీటి కోసం సాయి నగర్ కాలనీ ప్రజల అవస్థలు పడుతున్నారని జనసేన పార్టీ రాయలసీమ పార్లమెంటరీ సంయుక్త కమిటీ సభ్యురాలు, రాష్ట్ర మహిళా సాధికారత చైర్మన్ జవాజి రేఖ అన్నారు. స్థానిక మద్దికెరలో జనసేన పార్టీ పత్తికొండ నియోజకవర్గ నాయకులు రాజశేఖర్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ రాయలసీమ పార్లమెంటరీ సంయుక్త కమిటీ సభ్యురాలు జవాజి రేఖ మాట్లాడుతూ మద్దికెరలో సాయి నగర్ కాలనీ నందు నీళ్ల బిందె నిండాలంటే నీరసించి పోవాల్సి వస్తుందన్నారు. సుమారు ఐదు వందల కుటుంబాలు నివసించే కాలనీ నీటి సమస్యపై స్థానిక అధికారులు, ఎమ్మెల్యే పట్టించుకోక పోవడం దారుణం అన్నారు. మహిళలు నీళ్లు తెచ్చుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతుంటే మహిళా ఎమ్మెల్యే ఉండి కూడా పట్టించుకోక పోవడం సిగ్గు చేటన్నారు. ఉపాధి లేక పత్తికొండ నియోజకవర్గ ప్రజలు సుగ్గికి గుంటూరు, బళ్ళారి, బెంగుళూర్, హైదరాబాద్ లాంటి పట్టణాలకు వెళుతుంటే తుగ్గలి మండలం పెండేకల్లులోని బుగ్గానికుంటలో కూలీలతో చేయించాల్సిన నీటి కొలను పనులను యంత్రాలతో చేపట్టడం మంచి పద్ధతి కాదన్నారు. రాజకీయ అండతోనే ఉపాధి పనులు యంత్రాలతో చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలని, అందుకు పత్తికొండ నియోజక వర్గం జనసేన కార్యకర్తలు, అభిమానులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా నాయకులు హర్షద్, పవన్ కుమార్, రేణు వర్మ, తదితరులు పాల్గొన్నారు.

జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చురుకుగా వ్యవహరించిన జనసైనికులకు ఘన సన్మానం

శతఘ్ని న్యూస్: తూర్పుగోదావరి జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం, ప్రత్తిపాడులో లయన్స్ క్లబ్ ఫంక్షన్ హాల్లో జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చురుకుగా వ్యవహరించిన జనసేన వాలంటీర్లకు నియోజకవర్గ జనసేన నాయకులు మేడిశెట్టి సూర్యకిరణ్(బాబి) ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సన్మాన కార్యక్రమానికి రౌతులపూడి, శంఖవరం, ప్రత్తిపాడు, ఏలేశ్వరం మండలాల జనసైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సన్మాన కార్యక్రమం అనంతరం సూర్య కిరణ్(బాబీ) మాట్లాడుతూ జనసేన పార్టీకి నిస్వార్థపరులైన జనసైనికులే బలమని, ప్రతి గ్రామంలో జనసైనికులు ప్రజా సమస్యలపై పోరాడి పరిష్కార దిశగా కృషి చేయాలన్నారు. పార్టీ విధి విధానాలపై జనసైనికులతో చర్చించి రాబోయే ఎన్నికల్లో ప్రత్తిపాడు నియోజకవర్గంతో పాటు ఆంధ్రప్రదేశ్లో జనసేన జెండా ఎగురవేసి పవన్ కళ్యాణ్ ని ముఖ్యమంత్రిగా చేసేవరకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని అన్నారు. పార్టీ అధిష్టానం పిలుపు మేరకు కేవలం 5 రోజుల్లో కొంతమంది జనసైనికుల సహాయంతో 1500కి పైగా సభ్యత్వాలు నమోదు చేయించడం జనసైనికుడిగా గర్వంగా ఉందని సూర్యకిరణ్ (బాబీ) తెలిపారు.

కురబలకోట మండలంలో పర్యటించిన జనసేన

శతఘ్ని న్యూస్: కురబలకోట మండలంలో పర్యటించడం జరిగినది. ఆ మండలంలో మరి కొన్ని గ్రామాలు కూడా పర్యటించి గ్రామ పెద్దలు కలుసుకుని జనసేన పార్టీ సిద్ధాంతాలు క్రియాశీలక సభ్యత్వం గురించి వారికి వివరించడం జరిగింది. పెద్దలు కూడా చాలా చక్కగా స్పందించి ఈ ఎన్నికలలో జనసేన పార్టీ కి కచ్చితంగా మేము అండగా ఉంటామని పెద్దలు చెప్పారు. అలాగే కురబలకోట మండల కమిటీ గురించి చర్చించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రెటరీ బండి వెంకటేశ్వర్లు మరియు గజ్జల రెడ్డప్ప తంబళ్లపల్లి మండల అధ్యక్షులు కర్ణాకర్ బి.కొత్తకోట మండల అధ్యక్షులు రామాంజి అలాగే కోట మండల జనసైనికులు గోవర్ధన్ పుల్లారెడ్డి రాజేష్ ఆనంద్ పూల శ్రీనివాసులు సద్దాం మనోజ్ హరీష్ మరియు జనసేన నాయకులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 21 మార్చి 2022



కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న లక్ష్మీనారాయణకు అండగా నరసరావుపేట జనసేన

శతఘ్ని న్యూస్: నరసరావుపేట జనసేన పార్టీ ఇంచార్జ్ జిలానీ అధ్వర్యంలో దొండపాడు గ్రామంలో నివసిస్తున్న జనసేన నాయకులు లక్ష్మీనారాయణ కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో ఆరోగ్యం బాగా లేని కారణంగా, అతని ఆర్థిక పరిస్థితి బాగా లేని కారణంగా నరసరావుపేట జనసేన పార్టీ తరఫు నుండి 33 వేల రూపాయలు నగదు మరియు క్వింటా బియ్యం, 20 కేజీల నూనె, పండ్లు కూరగాయలు తీసుకొని దొండపాడు గ్రామంలోనే ఆదివారం లక్ష్మీనారాయణ ఇంటికి వెళ్లి లక్ష్మీనారాయణకు అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో నరసరావుపేట టౌన్ ప్రసిడెంట్ గివిఎస్ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి రాజా భరత్, జిల్లా నాయకులు బెల్లంకొండ ఈశ్వర్, మండల ప్రసిడెంట్ గోవిందు, యద్ధల శ్రీను, రామిశెట్టి రామకృష్ణ, అల్లా శ్రీను, పమిడీపాడు శ్రీను, హనుమంతు, ఎస్కె మస్తాన్(ములకలురు) మొదలగు వారు పాల్గొన్నారు.

చెల్లూరు గ్రామ సమస్యలను పరిష్కరించండి

శతఘ్ని న్యూస్: రాయవరం మండల పరిషత్ సమావేశంలో చెల్లూరు గ్రామంలో ఉన్న కొన్ని సమస్యలు (విద్యుత్, అంగన్ వాడి కోడి గుడ్లు నాణ్యత పైన, పసలపూడి నుండి సూర్యారావు పేట ప్రధానమైన రహదారిని నిర్మించాలని) పై ఎంపీడీఓ కి మరియు సంబంధిత అధికారులకు ఎంపీటీసీ-1 శ్రీమతి గొల్లపల్లి అనురాధ వినతి పత్రాలు లిఖిత పూర్వకంగా సమర్పించి ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.

జనసేనాని సిద్ధాంతాలకు ఆకర్షితులై చేజర్ల మండలం నుండి పలువురి చేరిక

శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ ఉపన్యాసానికి మరియు సిద్ధాంతాలకు ఆకర్షితులై ఆదివారం ఆత్మకూరులోని జనసేన పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్ చేతుల మీదగా చేజర్ల మండల ఇంచార్జ్ బండి అనిల్ రాయల్ ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ రాబోయేది జనసేన ప్రభుత్వమేనని కాబోయే సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ అని ఘంటాపథంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేజర్ల మండల ఉపాధ్యక్షులు ప్రసాద్, బలరాం, అరవింద్ మరియు అన్ని మండలాల ఇన్చార్జిలు మరియు నియోజకవర్గ నాయకులు పాల్గొనడం జరిగింది.

చెత్తపన్నును వ్యతిరేకిస్తూ 34వ వార్డు జనసైనికుల ప్రచారం

శతఘ్ని న్యూస్: విశాఖ, దక్షిణ నియోజకవర్గం 34వ వార్డు జనసైనికులు చెత్తపన్నును వ్యతిరేకిస్తూ ప్రచారం మొదలు పెట్టారు. దీనికి వార్డు ప్రజలు చెత్తపన్ను కట్టడం మాకు ఇష్టం లేదని వాలంటీర్లతో బలవంతంగా పధకాలు ఆపేస్తామని చెప్పి బెదిరించి కట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. ముందు ఈ వాలంటీర్లను జనాలు చితకబాదాలి డబ్బులుకు అమ్ముడుపోయి ఓటుకి డబ్బులు పంచుతున్నారు. ఇప్పుడు జనాలు మీద పడి దోచుకుంటున్నారని అన్నారు. ఆదివారం ప్రజలు కోసం జనసేన బ్యానర్ తో ప్రజల పక్షాన అండగా నిలిచిన నీలం రాజు, వాసుపల్లి నరేష్, లుక్స్ గణేష్, నడుపూరి లక్ష్మణ్, ఉమ్మిడి గురుమూర్తి, పుక్కళ్ల బద్రి మరియు కుందు ప్రసాద్, బలగ శ్రీను లు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో చీరలు పంపిణీ

శతఘ్ని న్యూస్: తూర్పుగోదావరి, అమలాపురం పవన్ కళ్యాణ్ సేవా ట్రస్ట్ వారు వారం వారం చేసే కార్యక్రమంలో భాగంగా ఆదివారం చీరలు పంపిణీ చేసారు. శ్రీ పవన్ కళ్యాణ్ సేవా ట్రస్ట్ అధ్యక్షులు మోటూరి వెంకటేశ్వరరావు అయన సతీమణి చిందాడగరువు జనసేన పార్టీ ఎంపీటీసి మెటూరి కనకదుర్గ ధన సహాయంతో ఈదరపల్లి నడిపూడి మధ్య ప్రాంతంలో మరియు ఉప్పర్ల కాలనీలో గుడిసెలు వేసుకుని నివాసముంటున్న వృద్ధ మహిళలు 30 మందికి చీరలు పంచిపెట్టారు.

వీరనారి మల్లు స్వరాజ్యం కి నివాళులర్పించిన నల్గొండ జనసేన

శతఘ్ని న్యూస్: నల్గొండ, జనసేన పార్టీ ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంఛార్జి మేకల సతీష్ రెడ్డి ఆదేశాల మేరకు మరియు ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సరికొప్పుల నాగేశ్వర సూచనల మేరకు వీరనారి మల్లు స్వరాజ్యం కి నివాళులు అర్పించిన ఉమ్మడి నల్గొండ జిల్లా నాయకులు, యువజన విభాగం రాష్ట్ర నాయకులు, పవన్ అలువాల, ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కాంపల్లి వెంకట్, జిల్లా నాయకులు మహేష్ మీసాల, కార్తిక్ గౌడ్, ఉమ్మడి నల్గొండ జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులు పున్నం రాంబాబు, ఉమ్మడి నల్గొండ జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కుమారస్వామి, ఉమ్మడి నల్గొండ జిల్లా విద్యార్థి విభాగం కోఆర్డినేటర్ కొదమల సతీష్ పాల్గొని నివాళలర్పించారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 21 మార్చి 2022



మండలాధ్యక్షునికి మనోధైర్యాన్నిచ్చిన బొలియశెట్టి శ్రీకాంత్

శతఘ్ని న్యూస్: కృష్ణాజిల్లా, నందిగామ నియోజకవర్గం, కంచికచర్ల పట్టణం కంచికచర్ల మండల పార్టీ అధ్యక్షులు నాయని సతీష్ ఇటీవల తాడేపల్లిగూడెం సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర గాయాల పాలవడం జరిగింది. వైద్యుల సూచనల మేరకు ప్రస్తుతం అయన కంచికచర్లలో తన నివాసములో విశ్రాంతి తీసుకుంటున్నారు. వారిని ఆదివారం సాయంత్రం "కృష్ణా జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు బొలియశెట్టి శ్రీకాంత్" మండల అధ్యక్షులు సతీష్ ని పరామర్శించారు. పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఎప్పుడూ జనసేనపార్టీ నాయకులు కార్యకర్తలు అండగా ఉంటారని మండల అధ్యక్షులు సతీష్ కి ధైర్యం చెప్పి 5000 వేలు నగదు 50 కేజీల బియ్యం మరియు నిత్యావసర సరుకులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి పుట్టా స్వరూప, పార్టీ జిల్లా ప్రోగ్రాం కమిటీ మెంబర్, తోట ఓంకార్, దేవేందర్, దేవిరెడ్డి అజయ్ బాబు, నరసింహ,. వెంకటేష్, షేక్ పెద్ద బాజీ, కనపర్తి సాయి, గీట్ల మురళి కృష్ణ, కంచేటి సాయి బాబా, సాయి హేమంత్, కొనపర్తి పద్మారావు, పుప్పాల వేణు, పలువురు కార్యకర్తలు సతీష్ ని పరామర్శించారు.

మార్కాపురం జిల్లా సాధనకై జేఏసీ నాయకుల సమావేశం

శతఘ్ని న్యూస్: మార్కాపురం జిల్లా చేయాలని కోరుతూ జేఏసి ఆధ్వర్యంలో కనిగిరి ఉగ్ర నరసింహరెడ్డి కార్యాలయం నందు జేఏసి వైస్ ఛైర్మన్ మరియు జనసేనపార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జి ఇమ్మడి కాశీనాథ్ మాట్లాడుతూ వెనుకబడిన పశ్చిమ ప్రకాశ ప్రాంతం మార్కాపురం యొక్క అభివృద్ధి సాధనకై ప్రతి ఒక్కరు తమ చాయ శక్తుల తోడ్పడి జిల్లా సాధించుకుందామని, ఇప్పుడు జిల్లా సాధించుకోకపోతే రానున్న రోజుల్లో జిల్లా సాధించుకొలేమని, మార్కాపురం జిల్లా చేయాలని చేస్తున్న నిరహారదీక్షలు కొంతమంది నాయకులు అడ్డుకున్న ఇంకా మరెన్నో ఉద్యమాలు చెయ్యడానికి సిద్ధంగా ఉన్నామని మీడియా ముఖంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసి ఛైర్మన్ కందుల నారాయణరెడ్డి , జేఏసీ కన్వీనర్ షేక్ సైదా, జేఏసి ట్రెజరర్ వక్కలగడ్డ మల్లికార్జున, టిడిపి యర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జి ఏరిక్షన్ బాబు, జనసేనపార్టీ ప్రకాశం జిల్లా కార్యదర్శి తిరుమలశెట్టి వీరయ్య, సిపిఐ పార్టీ నాయకులు అందే నాసరయ్య, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు సుదర్శన్, సిపిఎం పార్టీ నాయకులు సోమయ్య జిల్లా యొక్క ఆవశ్యతను వివరించారు. కనిగిరి జనసేనపార్టీ జిల్లా కార్యదర్శి రహిముల్లా, జనసేనపార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి కదిరి భవాని, జిల్లా సాధన సమితి సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

ద్వారంపూడి... ఖబడ్దార్... అంటూ వార్నింగ్ ఇచ్చిన మాకినీడి

★జనసైనికులు కన్నెరజేస్తే కాలగర్భంలో కలిపోతారు ఖబడ్దార్ ద్వారంపూడి... పిఠాపురం ఇంచార్జ్ మాకినీడి శేషుకుమారి.

శతఘ్ని న్యూస్: తూర్పుగోదావరి జిల్లా, పిఠాపురం, ఎండలు పెరుతున్నట్టుగానే రాజకీయ పార్టీలో విమర్శల పర్వం వాడివేడిగా సాగుతుంది ఇటీవల కాకినాడ సిటి శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ జిల్లాలో ఎక్కడ పోటీ చేసినా అక్కడ ఇన్చార్జ్ గా ఉండి ఓడిస్తాను అనే వ్యాఖలకు జిల్లా జనసైన్యం బగ్గుమంది. ఈ వ్యాఖ్యలపై పిఠాపురం నియోజవర్గ ఇన్ చార్జ్ మాకినీడి శేషుకుమారి ఆదివారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో నాయకులు జనసైనికులతో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి కౌంటర్ కి ప్రతికౌంటర్ అన్నట్టు మీడియా సమవేశంలో నిప్పులు చెలరేగారు ద్వారంపూడి ఉద్దేశించి ముందు మీరు రాజకీయ చరిత్ర తెలుసుకొని మా అధినేత పవన కళ్యాణ్ పై వ్యాఖ్యలు చేయలని గంజాయి గుట్కాలు ఎంత హాని కరమో తెలిచి కూడా వాటిని సప్లేయ్ చేసే స్మగ్లర్ల కు అండ గానిలిచిన నువ్వు మా అధినేత ఓడిస్తారా పేదలకు ఇంట్లస్థలం పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసిన మీరు మా నాయకుడిని విమర్శించే స్థాయా..? అని జంగారెడ్డిగూడెంలో మీ పార్టీ వారే కాయించి అమ్మిన నాటుసారా కు బలిపసువుల్ని చేసిన మీరు మా నాయకుడు చిత్తశుద్ధి సిద్ధంతాలతో ప్రజల ముందికొచ్చిన మా నాయకుడి మీద బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని జిల్లాలోనే కాదు ఇప్పుడే కాకినాడలోనే తేల్చుకుందాం. తక్షణమే రాజీనామ చేయండి మా పార్టీ నాయకులు ముత్తా శశిధర్ మీద నెగ్గి చూపించండని ద్వాజమెత్తారు. ఇప్పటికైనా మా నాయకుడుపై అనుచిత వ్యాఖ్యలు మానుకొకపోతే పవన్ కళ్యాణ్ ఆగ్రాజ్వాలలు చవిచూస్తారని మండిపడ్డారు గతంలో మీడియా సోదరులు మీద లారీలు ఎక్కించండి అన్న మాటలు చాలా తప్పుగా మాట్లాడారు. అలాగే కార్పొరేటర్ లను బెదిరించి పక్కన కూర్చో పెట్టుకున్నంత మాత్రాన గొప్ప మనిషి కారు త్వరలోనే కార్పొరేట్ లో అందరూ జారుపోతున్నారని మీకు తొందరలోనే తెలుస్తుంది. ఇంకా చాలా సమస్యలు ఉన్నాయి ఒక సుగాలి ప్రీతినే కాదు అలాగే ఈనెల 14వ తారీఖున ఒక ఆడపడుచు అన్యాయం జరిగిందని కంప్లెంట్ ఇస్తే కనీసం కంప్లెంట్ తీసుకోకుండా ఆ ఆడపడుచు మనస్థాపం చెంది చనిపోవడం జరిగింది అటువంటి తడపడుచు న్యాయం జరిగేలా చూడండి అంతేగాని ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడితే ఊరుకునేది లేదని మరొక్కసారి వస్తున్నాను. అలాగే ఎమ్మెల్యేలు మంత్రులు గుర్తుపెట్టుకోండి ముందు ప్రజలతో ఎలా మాట్లాడాలి వారి కష్టాలు ఎలా తీర్చాలి అని తెలుసుకోండి అలాగే భాష కూడా నేర్చుకోండి ప్రతి ఒక్కరూ ప్రజలు గమనిస్తున్నారు మీకు తగిన బుద్ధి చెప్తారు మీరు కంగారు పడకండి వచ్చే ఎన్నికల్లో మీకు సరైన గుణపాఠం చెప్తారని మరొకసారి తెలియజేస్తున్నాను అన్నారు ఈ కార్యక్రమంలో వీర మహిళ యేలేశ్వరపు భాను, తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి మొగిలి అప్పారావు, సంయుక్త కార్యదర్శి చీకట్ల శ్యామ్ కుమార్, యు కొత్తపల్లి మండల అధ్యక్షులు పట్టా శివ, పుణ్యమంతుల బాబురావు, బుర్రా సూర్య ప్రకాష్, మేళం బాబి, గోపు సురేష్, దొడ్డి దుర్గాప్రసాద్, పులి శివారెడ్డి, కంద సోమరాజు, యాండ్రపు శ్రీనివాస్, రసంశెట్టి కన్యకారావు, కేతినిడి గౌరీ నాగలక్ష్మి, జ్యోతుల సందీప్, కసిరెడ్డి నాగేశ్వరరావు, జనసైనికులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జనసైనికులపై అక్రమ కేసులు బనాయిస్తే చూస్తూ ఊరుకొం "ఖబర్దార్" : బోనబోయిన, గాది

★వైస్సార్సీపీ పార్టీ దౌర్జన్యకాండ మరీ పేట్రేగిపోతుందని... ముఖ్యంగా జనసేన నాయకులు, కార్యకర్తలపై పోలీసులను అడ్డుపెట్టుకుని విధి రౌడీల్లా ప్రవర్తిస్తున్నారని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ అన్నారు.

శతఘ్ని న్యూస్: గుంటూరు జిల్లా, వేమూరు నియోజకవర్గం చుండూరు మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు నీలం రాము, జిల్లా కార్యదర్శి చేబ్రోలు బొడయ్యని వైస్సార్సీపీ వార్డు మెంబర్లను పార్టీ మారమన్నారనే నెపంతో ఎసై ఏం.రోశయ్య తీవ్ర దుర్భాషలాడుతూ.. అరెస్ట్ చేసి ఎఫ్ఐఆర్ రాయకుండా రెండు రోజుల నుండి ఇబ్బందులకు పెడుతున్న విషయం తెలిసి చుండూరు వెళ్లారు. పోలీసులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ... మా కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని కనీస మర్యాద పాటించకుండా .ఎస్సై ప్రభుత్వ అధికారిలా కాకుండా వైసీపీ కార్యకర్తలా ప్రవర్తిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం ఎవరు పిర్యాదు చేసారని నీలం రాము అడిగితే నీకు చెప్పాలా అంటూ దురుసుగా మాట్లాడడాన్ని త్రివరంగా ఖండించారు. మొన్న జరిగిన ఆవిర్భావసభ భారీ విజయం కావడంతో అధికార పార్టీలో అలజడి మొదలయ్యిందని..భయంతోనే మా పార్టీ నాయకులపై కక్ష పూరితంగా కేసులు పెడుతున్నారని జిల్లా అధ్యక్షుడు గాది వెంకటేశ్వరరావు అన్నారు. ఎస్సై "రోశయ్య" కాకి డ్రెస్ వేసుకున్న పోలీసు అధికారిలా కాకుండా వీధి రౌడీలా ప్రవరిస్తున్నాడని, ఇతని పై జిల్లా యస్పీకి పిర్యాదు చేస్తామని చెప్పారు. చుండూరు మండలంలో జనసేన పార్టీ బలం పెరుగుతుందని.. ప్రజల జనసేన వైపు ఆకర్షితులవుతున్నారని, అది చూసి తట్టుకోలేకే వైస్సార్సీపీ వారు ఈ విధంగా చేస్తున్నారని, ఇకపై ఇటువంటి పనులు చేస్తే సహించేది లేదని గాది వెంకటేశ్వరరావు హెచ్చరించారు. త్వరలో ఈ విషయాన్ని పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దృష్టికు తీసుకెళ్తామన్నారు. అక్రమ అరెస్టులతో నాయకుల మనోధైర్యాన్ని దెబ్బతీయలేరని రాష్ట్రసెక్రెటరీ బండారు రవికాంత్ అన్నారు. ఈ విషయం తెలుసుకుని వేమూరు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు చుండూరు పోలీస్టేషన్ కు భారీగా తరలి వచ్చి పోలీసు వారు చేసిన పనికి నిరసనగా స్టేషన్ ముందు బైఠాయించడం జరిగింది.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 21 మార్చి 2022

జనసేనతోనే నూజివీడు అభివృద్ధి

★నూజివీడు అభివృద్ధి వైయస్సార్ సిపి, టిడిపి వల్ల కాదు జనసేన వల్లే సాధ్యం
★ప్రెస్ మీట్ లో నియోజకవర్గం జనసేన నాయకులు మరీదు శివ రామకృష్ణ, తోట వెంకట్రావు, ఆరేల్లి కృష్ణ, యర్రంశెట్టి రాము, ఎం సునీల్ కుమార్ మాట్లాడుతూ...
★రెండు ప్రభుత్వాల హయాంలో నూజివీడు అభివృద్ధికి నోచుకోలేదు.
★ప్రశాంతంగా ఉండే నూజివీడులో అలజడులు సృష్టించి, శాంతిభద్రతలు విగతం కలిగించారు
★అభివృద్ధి చేయటానికి పాలకపార్టీ, సమస్యల మీద పోరాటానికి ప్రతిపక్ష పార్టీగా ఉన్న టిడిపి రోడ్లమీదకు రాలేదు కానీ పనికిమాలిన సమస్య మీద మాత్రం రోడ్లపైకి వచ్చారు.
★నూజివీడు అభివృద్ధిపై ఎవరు ప్రశ్నిస్తుంటే మా ఎమ్మెల్యే కి బాగా కాలుతున్నట్లు ఉంది.
★నూజివీడు నియోజకవర్గానికి అన్యాయం చేయం. నూజివీడు అభివృద్ధి చేసింది నేనే ... నూజివీడు ప్రజలకు ఏం కావాలో నాకు తెలుసు అని ఎమ్మెల్యే తెగ ఊగి పోతున్నారు. నూజివీడు అభివృద్ధికి ఏమి చేసారో రెండు పార్టీలు సమాధానం చెప్పాలి.
★ఈ క్రింది సమస్యలకు వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే ప్రతాప్, టిడిపి నియోజకవర్గం ఇంచార్జి ముద్దరబోయిన వెంకటేశ్వరరావు ఇద్దరు సమాధానం చెప్పాలి.
★కృష్ణా జిల్లా పుట్టినప్పటినుంచి కృష్ణా జిల్లాలో భాగంగా ఉన్న నూజివీడు ఏలూరు జిల్లా పోతుంటే ఎందుకు ఆపటం లేదు. నూజివీడు ప్రజలు విజయవాడ జిల్లాలో ఉండాలని కోరుకుంటున్నారు. మరి మీరు ఎందుకు స్పందించడం లేదు..? ఇది నూజివీడుకి జరుగుతున్న అన్యాయం కాదా..?
★డిఎస్పి కార్యాలయం జంగారెడ్డిగూడెం తరలిస్తుంటే మీరు ఎందుకు మాట్లాడటం లేదు..?
★ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ కార్యాలయం ,జిల్లా సబ్ కోర్టులు & ఇతర 14 రకాల ప్రభుత్వ కార్యాలయాలు ఏలూరు పోతుంటే ఎందుకు ఆపడం లేదు, ఇవి నూజివీడు ప్రజలు వద్దని మీతో చెప్పారా...?
★మీరే స్వయంగా మెడికల్ కాలేజీ నూజివీడుకి ఇస్తా అన్నారు అది నూజివీడు ప్రజలు వద్దన్నారని వేరే జిల్లాకు పంపించారా...?
★అసాంఘిక కార్యక్రమాలకి నిలయంగా మారిన ఇండోర్ స్టేడియం ఎప్పుడు పూర్తి చేస్తారు. ఇది క్రీడాకారులు నూజివీడు ప్రజలు వద్దని చెప్పారా...? ఎందుకు దశాబ్దాలుగా అలా పడి ఉంది...?
★నూజివీడు రోడ్లు బాగు చేయొద్దని ప్రజలు చెప్పారా...? ఎందుకు మీరు కొత్త రోడ్లు పోయడం లేదు ప్రజలు వద్దన్నారా...? దీనిని అభివృద్ధి అంటారా...?
★టౌన్ ప్రజలకు టిట్కో ఇల్లు ఎప్పుడు ఇస్తారు..?
★చాట్రాయి మండలంలో తాగునీరు, సాగునీటి సమస్య ఉంది. చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులు, తమ్మిలేరు ద్వారా నీటి సరఫరా అందించడం ఎప్పుడు చేస్తారు...? ఇదేనా అభివృద్ధి...?
★ముసునూరు మండలంలో మిరప పంట వేలాది ఎకరాల్లో దెబ్బతింది రైతులకు నష్టపరిహారం చెల్లించారా...?
★ఆగిరిపల్లి మండలంలో బ్రహ్మ లింగం చెరువు అభివృద్ధి చేసి రిజర్వాయర్ నిర్మాణం చేపట్టారా...?
★ముసునూరు, చాట్రాయి మండల కేంద్రాల్లో కనీసం బస్టాండ్ లేదు.. ఇదేనా అభివృద్ధి...
★ఆగిరిపల్లి ప్రధాన కూడళ్లలో మురికి నీరు మురికి నీరు ప్రవహిస్తుంది... ఇదేనా అభివృద్ధి..?
★నూజివీడు, ముసునూరు మండలం వేలాది ఎకరాలకు పట్టాలు అందక రైతులు ఇబ్బంది పడుతున్నారు ఈ సమస్య పరిష్కారం చేయరా...?
★అధికారంలోకి రాగానే రావిచర్ల సరిహద్దు సమస్య పరిష్కారం చేస్తా అన్నారు. మూడు సంవత్సరాలు అయింది. ఇంకా అధికారం రాలేదా...?
పై అభివృద్ధి పనులు పై సమస్యలను పరిష్కారానికి రెండు ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు ఈ రెండు పార్టీలకు నాయకులకు నూజివీడు అభివృద్ధి చేశామని చెప్పే మాట్లాడే అర్హత లేదనీ, ఈ రెండు పార్టీ నాయకులను గ్రామాలకు వస్తే నూజివీడు జరిగిన అభివృద్ధిపై ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు. ఈ పత్రికా విలేకరుల సమావేశంలో.... జనసేన పార్టీ నూజివీడు, చాట్రాయి, ఆగిరిపల్లి మండల అధ్యక్షులు యర్రంశెట్టి రాము, ఆరేల్లి కృష్ణ, జలసూత్రం పవన్, జనసేన నాయకులు మరీదు శివ రామకృష్ణ, తోట వెంకట్రావు, ఎం సునీల్ కుమార్, ఏనుగుల చక్రి తదితరులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడేటప్పుడు తస్మాత్ జాగ్రత్త

శతఘ్ని న్యూస్: అనంతపురం, ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి గారు మీ స్థాయి మీరు తెలుసుకోకుండా ఉత్తర ప్రగల్భాలు పలకండి... నీకు ఒకరిని ఓడించే శక్తి కానీ ఒకరిని గెలిపించే సామర్థ్యం కానీ లేదు? నీ స్థాయికి మించిన మాటలు మాట్లాడొద్దు? నీకు దమ్ము ధైర్యం ఉంటే మీ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపించు... అధికార మదమెక్కి మహిషాసురుని లాగా మాట్లాడితే నీకు కొమ్ములు విరుస్తాం... జరగబోయే ఎన్నికల్లో నీవు ఎక్కడ నుంచి పోటీ చేసినా మా వీర మహిళలు చాలు నీకు... కారం వేసి దంచి కొడతారు.. ఒళ్ళు దగ్గర పెట్టుకుని జాగ్రత్తగా మసులుకో... వడ్డీ వ్యాపారం చేసుకుని తాకట్టు కోసం పత్రాలు పెట్టుకొని అక్రమంగా సంపాదించిన నీ జీవితం ఒక జీవితమా? నిజాయితీపరుడైన జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడేటప్పుడు తస్మాత్ జాగ్రత్త. అనంతపురం జిల్లా జనసేన సంయుక్త కార్యదర్శి బొమ్మన పురుషోత్తమ రెడ్డి, నింగనమల మండల నాయకులు సాయి శంకర్, మధు శేఖర్, శేషు, ధానాంజానేయులు, మాధవ పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ అజ్ఞాని ద్వారంపూడీ.. నీ ప్రగల్భాలు కట్టిపెట్టు

శతఘ్ని న్యూస్: పెడన, జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభతో వైసీపీ నాయకులకు వేసవి కంటే ముందుగానే వడ దెబ్బ తగిలింది. ఒక్కొక్కరికి మైండ్ పని చేయక పవన్ కళ్యాణ్ పై పసలేని ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారు. ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి అనే వ్యక్తి అహంకారి, నైతిక విలువలు లేని రాజకీయ బ్రోకర్, రాజకీయ అజ్ఞాని నీలాంటి వ్యక్తులు కూడా పవన్ కళ్యాణ్ మీద ఆరోపణలు చేయడం హాస్యాస్పదం. రాబోయే ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ ని అసెంబ్లీకి వెళ్లకుండా అడ్డుకోవడం ఎవరి తరం కాదు. నువ్వు ఆటలో అరటిపండువి నీ వల్ల ఏమవుతుంది ద్వారంపూడి. వచ్చే ఎన్నికల్లో నీకు సీటు వచ్చే పరిస్థితి లేదని బయట వినికిడి. ఒకవేళ వచ్చినా నిన్ను అసెంబ్లీకి వెళ్ళకుండా ద్వారాలు మూసే పనిలో జనసైనికులు ఉన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఈసారి నిన్ను ఇంటికే పరిమితం చేసే బాధ్యతలు జనసైనికులుగా మేం తీసుకుంటాం. ప్యాకేజీ అని మొరిగే ఊర కుక్కలకు మేము ఇచ్చే బంపర్ ఆఫర్ ఒక్కటే. మీది నికార్సైన పుట్టుకే అయితే పవన్ కళ్యాణ్ గారు ప్యాకేజీ తీసుకున్నట్టు నిరూపించండి. లేనియెడల మీ పుట్టుక పై ఆంధ్ర రాష్ట్ర ప్రజలు అనుమానాలు లేవనెత్తి పరిస్థితి ఏర్పడుతుంది. గత పంచాయతీ ఎన్నికల్లో, తర్వాత జరిగిన ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో ఎలాంటి రాజకీయ నేపథ్యం లేని కుటుంబాల నుండి ఎంతోమంది సామాన్యులు ప్రజా ప్రతినిధులుగా తీర్చిదిద్దిన పార్టీ జనసేన. పవన్ కళ్యాణ్ కేవలం ఒక వ్యక్తి మాత్రమే కాదు. ఒక శక్తి, ఒక వ్యవస్థ ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తును తీర్చిదిద్దే దిక్సూచి. భావి తరాల భవిష్యత్తుకు ఆశాజ్యోతి. ఇలాంటి పవన్ కళ్యాణ్ పై ఉండే గౌరవం, నమ్మకం అభిమానం నీలాంటి అల్పులకు అర్థం కాదు. తుది శ్వాస వరకు ప్రతి జనసైనికుడు పయనం పవన్ వెంటే. గజరాజును చూసి ఊర కుక్కలు మొరగటం, మహోన్నతమైన వ్యక్తిత్వం ఉన్న పవన్ కళ్యాణ్ చూసి మీ లాంటి పిచ్చి కుక్కలు అరవటం రెండు ఒకటే. మిస్టర్ ద్వారంపూడి నీకు రాజకీయ సమాధి కట్టే బాధ్యతను జనసైనికులు తీసుకున్నారు. ఒక్కో ఇటుకను సమకూర్చుకునే పనిలో జనసైనికులు ఉన్నారు. తస్మాత్ జాగ్రత్త అంటూ పెడన జనసేన నాయకులు ఎస్ వి బాబు సమ్మెట అన్నారు.

జనసేన క్రియాశీలక సభ్యత్వం నమోదు విజయవంతం చేయాలని గంధం ఆనంద్ పిలుపు

శతఘ్ని న్యూస్: జనసేనపార్టీ క్రియాశీల సభ్యత్వ నమోదు అనగా 20.03.2022 నుండి 27.03.2022 వరకు పొడిగించడమయినది. ఈ విషయాన్ని గమనించి ఇంకా నమోదు చేసుకోనివారు నమోదు చేసుకోవలన ఖమ్మం జిల్లా విద్యార్థి విభాగ కార్యనిర్వహక సభ్యుడు గంధం ఆనంద్ చెప్పారు. అలానే నియోజకవర్గాలలో ఉన్న జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులకు కూడా తెలియజేయవలసినదిగా కోరుతున్నాం. ఈ సందర్భంగా దాదాపు లక్షమంది పైచిలుకు సభ్యత్వాలు తీసుకున్నారు. అంతేకాకుండా జనసేన పార్టీని క్షేత్ర స్థాయిలో పార్టీని బలోపేతం చేయడానికి మేము రెడీగా ఉన్నామని ఉమ్మడి ఖమ్మం జిల్లా విద్యార్థి విభాగ కార్యనిర్వహక సభ్యుడు గంధం ఆనంద్ అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా విద్యార్థి విభాగ కార్యనిర్వహక సభ్యుడు గంధం ఆనంద్ మాట్లాడుతూ అంతేకాకుండా యువత ప్రమాదవ్ శాత్తూ చాలా మంది చనిపోతున్నారని పవన్ కళ్యాణ్ మన కోసం క్రియాశీలక సభ్యత్వం తీసకున్నవారికి రూ.5లక్షల ప్రమాద భీమా కల్పిస్తున్నట్లు ప్రకటించారు. పార్టీ కార్యకర్తలకు అండగా నిలబడాలనే సంకల్పంతో క్రియాశీలక సభ్యత్వం కార్యక్రమం చెప్పటినట్టు వెల్లడించారు. క్రియాశీలక సభ్యత్వం విషయంలో దివంగత కాన్షిరామ్, దళిత ఉద్యమాలను స్ఫూర్తిగా తీసుకున్నట్లు అన్నారు. జనసేనపార్టీ క్రియాశీలక సభ్యత్వం కోసం ఇకపై రూ:500 చెలించాల్సి ఉంటుంది. సభ్యత్వం తీసుకున్నవారికి రాబోయే రోజుల్లో శిక్షణ ఇవ్వడం కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచేందుకు అనేక కార్యక్రమాలు నిర్వహించి జనసైనికుల్లో బరోసా నింపుతామని తెలియజేశారు. క్రియాశీలక సభ్యత్వం నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఒక్కరూ జనసైనికులు, కార్యకర్తలు, నాయకులు, వీర మహిళలు ఈ గొప్ప అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరుకుంటున్నానని గంధం ఆనంద్ అన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 21 మార్చి 2022



వైభవంగా బండారు శ్రీనివాస్ జన్మదిన వేడుక

శతఘ్ని న్యూస్: తూర్పుగోదావరి జిల్లా, కొత్తపేట నియోజకవర్గం జనసేన పార్టీ, నియోజకవర్గ ఇన్చార్జి బండారు శ్రీనివాస్ కు ఆదివారం పుట్టినరోజు వేడుకను ఎంతో ఘనంగా జనసైనికులు, కార్యకర్తలు, అభిమానులు, స్నేహితులు, బంధువులు, వీర మహిళలు, పవన్ కళ్యాణ్ అభిమాని సంఘం నాయకులు కార్యకర్తలు, చిరంజీవి, రామ్ చరణ్, సాయి ధర్మ తేజ్, నాగబాబు అభిమాన సంఘాల నాయకులు, కార్యకర్తలు ఎంతో పెద్ద ఎత్తున వైభవంగా బండారు శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకను నిర్వహించారు. ఆదివారం వాడపాలెం వారి స్వగృహం నందు, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలపడానికి వచ్చిన నాయకులు తో కలిసి, అతి భారీ ఎత్తున పోటెత్తిన జన సందోహం మధ్యన ఘనంగా పుట్టిన రోజు వేడుకలు బండారు శ్రీనివాస్ ఆనందంతో జరుపుకున్నారు. పలువురు ప్రముఖులు, నాయకులు, వివిధ పార్టీలకు చెందిన నేతలు బండారు కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ, తమ అభిమానాన్ని, స్నేహంను, ఆత్మీయతను ఘనంగా చాటుతూ పుట్టినరోజు శుభాకాంక్షలు అందజేశారు. ఈ సందర్భంగా బండారు శ్రీనివాస్ తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి, పేరుపేరునా కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలుపుతున్నానని, మీ ప్రేమాభిమానాలు ఎల్లప్పుడూ ఉండాలని, నాకు, నా కుటుంబానికి ప్రతి ఒక్కరి అండదండలు కావాలని, ఈ సందర్భంగా కోరుతూ, ఎంతో ఆనందంతో, కోలాహలంతో కన్నుల పండుగగా, పలువురు పెద్దల దీవెనలు ఆశీస్సులు అందుకున్నారు. ముఖ్యంగా బండారు శ్రీనివాస్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలపడానికి గల్ఫ్ దేశం లో ఉంటున్న ప్రముఖ ఎన్ఆర్ఐ రాయుడు వెంకటేశ్వరరావు వారి కుటుంబ సభ్యులు, బెహరిన్ నుంచి వచ్చి శుభాకాంక్షలు ఘనంగా అందజేశారు. వీరితో పాటు జనసేన పార్టీ జిల్లా కార్యదర్శులు నాలుగు మండలాల జనసేన పార్టీ అధ్యక్షులు, వైస్ అధ్యక్షులు మండల, గ్రామ నాయకులు, జనసేన పార్టీ అధ్యక్షులు, పలువురు వివిధ పార్టీలకు చెందిన నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



ఆత్మకూరు నియోజకవర్గ తాత్కాలిక కో-ఆర్డినేటర్ గా బండి అనిల్ రాయల్

శతఘ్ని న్యూస్: నెల్లూరు జిల్లా, ఆత్మకూరు నియోజకవర్గ జన సైనికులకు ముఖ్య గమనిక నియోజకవర్గంలో అందరిని కలుపుకుంటూ కార్యక్రమాల నిర్వహణ నిమిత్తం తాత్కాలికంగా ఆత్మకూరు నియోజకవర్గంలోని అన్ని మండలాల ఇన్చార్జిల మరియు జనసైనికుల అభిప్రాయాలతో బండి అనిల్ రాయల్ ని నియోజవర్గ కో-ఆర్డినేటర్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అతనికి అనుసంధానంగా నియోజకవర్గ ఉపాధ్యక్షులు దబ్బుకొట్టు నాగరాజు యాదవ్ కలిసి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది కావున వారిరువురికి ఆత్మకూరు నియోజకవర్గంలోని జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు మరియు జనసైనికులు సహకరించవలసిందిగా కోరుకుంటున్నానని నలిశెట్టి శ్రీధర్ తెలిపారు.

సంక్షేమ జపం.. అభివృద్ధి శూన్యం

★జనసేన పార్టీ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఏపీ శివయ్య

శతఘ్ని న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం నిధులను పంపిణీ చేస్తూ భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక లేకుండా అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి ఏపీ శివయ్య విమర్శించారు. గత ప్రభుత్వాలు అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాల పేర్లను మార్చి, కేంద్ర ప్రభుత్వ పథకాలను తమ స్వంత పథకాలుగా ప్రచారం చేసుకుంటూ రాష్ట్ర ప్రజల్ని మభ్యపెడుతున్నదన్నారు. మరో వైపు వివిధ రకాల పన్నులతో ప్రజల నడ్డి విరుస్తున్నదని విమర్శించారు. ఈ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలుపుతామని ఆయన హెచ్చరించారు.

ఎన్నికలు ఎప్పుడొచ్చినా జనసేన సిద్ధం!

శతఘ్ని న్యూస్: మాడుగుల నియోజకవర్గం, చీడికాడ జనసేనపార్టీ కార్యాలయంలో జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో జనసేన నాయకులు మాట్లాడుతూ ఈనెల 14వ తారీఖున జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభలో అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారు షణ్ముఖ వ్యూహం అనే 6 హామీలను ప్రవేశపెట్టడం జరిగింది. ఈ హామీలు అన్ని వర్గాల వారిని సంతృప్తిపరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే విధంగా ఉన్నాయని అన్నారు. సామాన్య జనాలకు ఇసుక ఉచితం చేయడం ద్వారా ప్రతీ ఒక్కరి సొంత ఇంటి కలను నిజం చేసేలా ఉందని తెలిపారు. జనసైనికులు అందరూ ఈరోజు నుంచి మొదలుకొని షణ్ముఖ వ్యూహంలో ఉన్న 6 హామీలను ప్రతి గడపకు చేరే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని, హామీలతో పాటుగా అధికార పార్టీ యొక్క వైఫల్యాలను కూడా ప్రతి ఒక్కరికీ వివరించాలని మాడుగుల నియోజకవర్గ జనసైనికులు అందరూ నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా జనసేన సిద్ధంగా ఉందని తెలియజేశారు. సామాన్యుల కోసం, రైతుల కోసం, నిరుద్యోగులు, ఉద్యోగులు కోసం అలోచించి ఇలాంటి హామీలను ప్రకటించిన అధినేత పవన్ కళ్యాణ్ గారి చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గం నాలుగు మండలాల జనసైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.